నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 23, డిసెంబర్ 2023 పేజీలు - 8

# ఎస్వీ హైస్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



## చైర్మన్ ముత్తినేని సైదేశ్వర్‌రావు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఎస్వీ హైస్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ ముత్తినేని సైదేశ్వర్‌రావు హాజరై కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య హాజరై ఏసుక్రీస్తు దివ్య సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ వల్లి పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి

## దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగా ఉండాలి

## శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ః ప్రతి ఒక్కనూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణములో అయ్యప్ప దేవాలయంలో మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొని శాసనసభ్యులు బాలునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం శాసనసభ్యులు బాలు నాయక్ నీ ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జానీ యాదవ్, పీసీసీ సభ్యులు, పిఎసి చైర్మన్ నరసింహారెడ్డి, దూదిపాల వేణు రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు తదదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలు... 'హస్త' గతమేనా...?

## ఊపందుకున్న అవిశ్వాస రాజకీయాలు

## కాంగ్రెస్ గెలుపుతో మారుతున్న సమీకరణాలు

## పలు మున్సిపాలిటీల్లో ఖాళీ అయిన బిఆర్ఎస్

## నీలగిరి చైర్మన్ పీఠం అబ్బగోని కా...? బుర్రి కా....!





*నల్లగొండ జిల్లా బ్యూరో*

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేయడంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు నేతలు పావులు కదుపుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న పలు మున్సిపాలిటీ స్థానాలు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ ఏక పక్షంగా ఆరు అసెంబ్లీ స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. ఈ క్రమంలో ఒక్కసారిగా రాజకీయాలు మారిపోతున్నాయి. ఎన్నికలకు ముందే బిఆర్ఎస్‌లోని కొందరు ప్రజా ప్రతినిధులు, నేతలు కొందరు కాంగ్రెస్ లో చేరిపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మిగిలిన నేతలు, ప్రజాప్రతినిధుల కూడా కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్నారు. నల్లగొండ మున్సిపాలిటీపై లీడర్ల ఫోకస్ పెరుగుతుంది. మరో వైపు ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో ప్రస్తుత పాలక వర్గాలపైన అవిశ్వాస తీర్మానాలు ఊపందుకున్నాయి. సిట్టింగ్ చైర్మన్‌లను గద్దె దింపితే ఆ స్థానంలో కొత్తగా ఎన్నికయ్యే చైర్మన్‌ల గురించే ప్రస్తుతం చర్చ నడుస్తుంది. నల్లగొండ మున్సిపల్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ లో ఇద్దరు సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు. వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్న అబ్బగోని రమేష్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కూడా బుర్రి శ్రీనివాస్ రెడ్డి కూడా చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఇద్దరు కూడా ప్రధాన అనుచరులు కావడం విశేషం. అయితే అసెంబ్లీఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన అబ్బగోని రమేష్ కు చైర్మన్ పదవి ఇస్తానన్న హామీ మేరకే పార్టీలోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. 2014 ఎన్నికల్లో నల్లగొండ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వు కాగా ఓసీలకు కేటాయించారు. ఆ ఎన్నికల్లో మాజీ జెడ్పిటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ పదవికోసం పోటీ పడ్డారు. కానీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గుమ్ముల మోహన్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసిన గుమ్ముల భార్య ఓటమి పాలయింది. దీంతో చైర్మన్ అవకాశం బీసీలకు దక్కింది. అప్పుడు అబ్బగోని రమేష్ భార్యను చైర్ పర్సన్ చేయాలని అనుకున్నారు. అప్పటికే రెండు పర్యాయాలు గౌడ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వడంతో అబ్బగోని భార్యకు పదవి మిస్ అయింది. చైర్ పర్సన్ పదవిని బొడుపల్లి లక్ష్మికి అవకాశం దక్కింది. అబ్బగోని, బుర్రిల ఫ్యామిలీకీ చైర్ పర్సన్ అయ్యే అదృష్టం చేజారింది. ప్రస్తుతం ప్రస్తుత చైర్మన్ మందడి సైదిరెడ్డి పై అబ్బగోని రమేష్, శ్రీనివాస్ రెడ్డిలు కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని కలెక్టరుకు సంతకాలతో కూడిన తీర్మానం కాపీని అందజేశారు. 2020 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో ఉన్న రమేష్ గౌడ్ కు చైర్మన్ పదవి ఇస్తామని చెప్పడంతో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కానీ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆయన ప్రధాన అనుచరుడైన మందడి సైదిరెడ్డి కి చైర్మన్ పదవి కట్టబెట్టారు. చైర్మన్ కావాల్సిన రమేష్ చివరకు వైస్ చైర్మన్ పదవితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్లతో ప్రస్తుతం మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలం 31 కి చేరింది. మొత్తం నల్లగొండ మున్సిపాలిటీలో 48 వార్డులకు గాను కాంగ్రెస్ కు మంత్రి కోమటిరెడ్డి, ఎంఎల్సీ నర్సిరెడ్డి, ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లతో కాంగ్రెస్ బలం 41 కి చేరినట్లు సమాచారం. అబ్బగోని, బుర్రిలలో అసలు చైర్మన్ ఎవరు అవుతారనే దానిపై సస్పెన్షన్ నెలకొంది. అదేవిధంగా నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ పై మిర్యాలగూడ, చండూరు, దేవరకొండ మున్సిపాటిలలో కూడా అవిశ్వాస తీర్మానాలు పెట్టారు. ఈ మున్సిపాలిటీలకు త్వరలోనే స్థానిక సంస్థల కలెక్టర్ అవిశ్వాస తీర్మానాలకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. త్వరలోనే అవిశ్వాస తీర్మానం తేదీలను ప్రకటించనున్నట్లు సమాచారం.

# వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం

## - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక ఆహ్వానము - ఈవో రామకృష్ణ రావు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కోసం..భక్తులకు దైవదర్శనం కోసం ఆలయ అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ ఈవో రామకృష్ణ, ఆలయ ఉత్తర రాజగోపురం చెంత శనివారం ఉదయం 6:42 గంటలకు దైవ దర్శనం కల్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. అదే రోజు అలంకార వేడుకలతో కూడిన అధ్యయనోత్సవాలు 23వ మొదలై ఆరు రోజులపాటు ఉదయం సాయంకాలం వివిధ అలంకార సేవలు వైభవంగా నిర్వహించనున్నారు. యాదాద్రి అనుబంధ పాత లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో యధావిధిగా నిర్వహించనున్నారు. అంతకుముందు యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నివాసములో ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్యను కలసిన యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణ, ఆలేరుస్థానిక ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలసి ఆలయంలో శనివారం జరిగే వైకుంఠ ఏకాదశి స్వామి వారి ఉత్తర ద్వార దర్శనంకు కుటుంబ సభ్యులతో కలసి రావలసిందిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆలయ ఈవో రామకృష్ణారావు, ఆలయఅధికారులు కోరారు.





# కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో చదువును మధ్యలో ఆపిన విద్యార్థినిలు



యాదాద్రి భువనగిరి జిల్లాః ఆత్మకూరు (ఎం) మండలం పారుపల్లి గ్రామాలనికి చెందిన పోలిపాక శ్రీను, పోలిపాక సంధ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు, వారికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద అమ్మాయి పోలిపాక క ల్యాణి, జిఎన్‌ఎం మొదటి సంవత్సరం, రెండో అమ్మాయి పోలిపాక కావ్య, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరు ఆర్థిక ఇబ్బందులతో చదువుకోవడానికి ఇబ్బందిగా ఉండి, చదువును మధ్యలో ఆపే స్థితిలో ఉన్నారు. తండ్రికి కాలు విరగడంతో ఏమీ పనిచేయలేని పరిస్థితిలో ఉన్నాడు. తల్లి కష్టపడి కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఉన్నందున మమ్ముల్ని మాకుటుంబాన్ని ఆదుకొని మా పై చదువులకు ఆర్థిక సహాయం చేసి మాకు భవిష్యత్తు చూపించగలరని దాతలను, ఫౌండేషన్ నిర్వాహకులను ఇంకా ఇతరులు ఎవరైనా ఆదుకోగలరని వేడుకుంటున్నాము.

# రైతు భరోసాను 5 ఎకరాలకే పరిమితం చేయాలి

### బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతల రామ్మూర్తి గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి అనుగుణంగా వచ్చే నెల మొదటి తేదీ నుంచి రైతు బంధు పథకాన్ని అమలు చేయాలని బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా పథకాన్ని ఐదు ఎకరాలకే పరిమితం చేయాలని తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేయాలని, పంజాబ్ మాదిరిగా వ్యవసాయ కూలీల కమిషన్ చట్టం తేవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ, ఇతర రంగాలలో పనిచేస్తూ ఆదాయపన్ను చెల్లిస్తున్న వారికి,గ్రీన్ పెన్ హెూదా ఉన్న ఉద్యోగస్తులకు వేరే దేశంలో ఉంటున్న ప్రవాశీలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయకూడదని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం సరైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆర్థికంగా స్థిరపడ్డ వారికి కూడా ఆరు గ్యారంటీలను ఇచ్చి ప్రభుత్వ ఖజానాకు గండికొట్ట కూడదని, బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు కాంగ్రెస్ పార్టీ చేయకూడదని అన్నారు.రైతులకు యాసంగి పొలాలు నాటు వేసే తరుణం ఆసన్నమైనందున సరియైన నిర్ణయం తీసుకొని రైతులకు రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విజయ్,సతీష్, రఘు, మహేష్, అంజి, మల్లేష్, ఏకస్వామి,లింగమూర్తి,అనిల్ పాల్గొన్నారు.

# నాణ్యత లోపంతో చౌటుప్పల్‌లో దోబీ ఘాట్ నిర్మాణం

### బొంగు శ్రీనివాస్ గౌడ్

### తన సొంత లాభం చూసుకుంటున్న కాంట్రాక్టర్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 9వ వార్డుల్లో నిర్మాణం అవుతున్న ధోబీ ఘాట్‌ను నాణ్యత లోపంతో నిర్మిస్తున్నారని స్థానిక వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగు శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం బొంగు శ్రీనివాస్ గౌడ్, పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ రజకుల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ఆధునిక సౌకర్యాలతో గత కెసిఆర్ ప్రభుత్వం ధోబీఘాట్‌ల నిర్మాణాలను చేపట్టిందని అందులో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో రజకులకు అందుబాటులో ఉండేలా గత మునుగోడు శాసనసభ్యులు ధోబీ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. అట్టి నిర్మాణ పనులలో కాంట్రాక్టర్ తన సొంత లాభం చూసుకుంటున్నారని. నాణ్యతలేని మెటీరియల్ వాడుతూ దోబీ ఘాట్ నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే అధికారులు అట్టి నిర్మాణ పనులలోని నాణ్యతను పరిశీలించి సదరు కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిపిఐ నాయకుల మీడియా సమావేశం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. యాదాద్రి దేవస్థానం ఈఓ ఒక్కరే రాజీనామా చేయడం సబబు కాదని ytda చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, అందరూ కలిసి రాజీనామా చేయాలని అదికూడా యాదాద్రి ఆలయం అభివృద్ధి పనులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎంత, ఖర్చులు ఎంత పూర్తిగా చెప్పి బంగారం నగదు మొత్తం వివరాలు చెప్పి శ్వేతపత్రం విడుదల చేయాలని ఆతర్వాత రాజీనామా చేయాలని డిమాండ్ చెసిన సీపీఐ నాయకులు యాదాద్రి ఆలయంలో పనిచెస్తున్న సిబ్బంది కోర్టు నుండి తెచ్చుకున్న 888జీవోను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరిన సీపీఐ నాయకులు దేవస్థానం ఉద్యోగులు చాలా మంది హైదరాబాద్ లో ఉంటూ యాదగిరిగుట్ట దేవాలయానికి బస్సులో వచ్చి విధులు నిర్వహిస్తున్న వారికి ఈ 888జీవో పనిచేయదని సీపీఐ నాయకులు సీఎం రేవంత్



రెడ్డి వెంటనే స్పందించి యాదగిరిగుట్ట మీద దృష్టి సారించి అభివృద్ధి పనుల మీద సమీక్షించాలని కోరారు. వెంటనే శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని విలేకరుల సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో గోదా శ్రీరాములు జిల్లా సిపిఐ కార్యదర్శి, కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, జిల్లా నాయకులు బబ్బురి శ్రీధర్, బండి జంగమ్మ, రాజు పాల్గొన్నారు.

# ఎంపీలను సస్పెండ్ చేయడం ఆ ప్రజాస్వామిక చర్య

### పెద్దబోయిన అజయ్, కొండరాజు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఈనెల 13వ తేదీన పార్లమెంటులో ఇద్దరూ ఆగంతకులు చొరబడి పొగ బాంబులు వేసిన అంశంలో పార్లమెంట్ లో భద్రతా ఉల్లంఘన పై కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన ఇండియా కూటమి ప్రశ్నిస్తే లోక్ సభ, రాజ్యసభ లలో ఎంపీలను సస్పెండ్ చేయడం ఆ ప్రజాస్వామికమని కాంగ్రెస్ నాయకులు పెద్ద పోయిన అజయ్, కొండరాజు అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఇండియా కూటమి దేశవ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చిన సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు బి ఎన్, మద్దెల బిక్షం, మురిగార్దుల కృష్ణ, అక్కినపల్లి నరేష్, మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, మావిడి నరేష్, వీరబోయిన మధు, షేక్ సిద్దిక్,

# నూతన బైక్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శ్రీ సాయి దుర్గ ఏజెన్సీస్ పబ్బు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎలక్ట్రానిక్ నూతన బైక్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మోడల్స్ తో ఎలక్ట్రానిక్ బైక్స్ అందుబాటులో ఉన్నాయని వినియోగదారులు ఎలక్ట్రానిక్స్ బైక్ కొనుగోలు చేసి పెట్రోల్ ఆదా చేసుకోవాలని అన్నారు. చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలు ఈ బైక్ సర్వీసింగ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండు దానయ్య, మమ్మద్ అబ్దుల్, సత్యనారాయణ, దాసోజు నరసింహాచారి, దోమకొండ సత్యనారాయణ, మద్దెల ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యువ నాయకుడు ఎండి అక్బర్ జన్మదిన వేడుకలు

### రక్తదానం చేసిన 100 మంది యువకులు

### వంగవేటి రామారావు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్







కోదాడ, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎండి అక్బర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ ఆశీస్సులతో కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్ సహాయ సహకారాలతో ముత్యాలమ్మ దేవాలయం ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగవేటి రామారావు, కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, నాయకులు, 200 మంది మిత్రులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం

కోదాడ, మేజర్ న్యూస్ : ఎండి అక్బర్ జన్మదినం సందర్భంగా పలువురు మిత్రులతో కలిసి రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో వికలాంగులకు అన్నదానం చేశారు. వికలాంగుల సమక్షంలో ఎండి అక్బర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. సాయి, సుమంత్, స్నేహితులు పాల్గొన్నారు.



### శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌లో

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి







చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌట్టుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ క్రిష్ణవేణి హైస్కూల్ లో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గుప్తా గోపాల్ రెడ్డి, గణిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వి.రమేష్, ఎ.ప్రశాంతి, టి శ్వేత, వి. స్వాతి లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు గణితం జీవితంలో అవసరమని, గణితంను కష్టంగా భావించకుండా ఇష్టంతో పఠించినట్లయితే భావితారాలకు అవసర పడుతుందని సందేశమిచ్చారు. తదానంతరం IIT Exam లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికేట్స్ ను అందజేశారు. విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాలకు వచ్చి కార్యక్రమాన్ని సందర్శించి తమ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు శ్రీమతి గుత్తా కవిత, ప్రిన్సిపాల్ చందన, వైస్ ప్రిన్సిపాల్ వి.రమేష్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం చిరుధాన్యాల వంటల పోటీలు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి ఆధ్వర్యంలో శ్రీమతి సుగంధి గృహవిజ్ఞాన శాస్త్ర వేత్త కల్మల్ చెర్వు గ్రామంలో "గ్రామ అభివృద్ధి కమిటీ" ఆధ్వర్యంలో స్థానిక కమిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్స్ జడ్జిలుగా వ్యవహరించాగా, చిరుధాన్యాల వంటల పోటీలు ఆసక్తి ఉన్న గ్రామ మహిళలు, గ్రామస్తులు, మహిళా కమిటి సభ్యులు పాల్గొన్నారు. చిరు ధాన్యాలతో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, తదితర చిరు ధాన్యాలతో చేసిన పిండి వంటలకు పోటీలు నిర్వహించి,ఉత్తమమైన వంటలకు గెలుపొందిన వారికి మొదటి బహుమతి, రెండవ బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జెడ్‌పిహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు అంగన్ వాడీ టీచర్స్ ధనలక్ష్మి, సుగుణ, కల్మల్ చెర్వు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బచ్చలకూరి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### యువత చెడు మార్గాలలో వెళ్లకుండా ఉండాలి

### యువత చదువు, ఉద్యోగాలపై దృష్టి సారించాలి

### హుజూర్‌నగర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, కోదాడ డిఎస్పీ ప్రకాష్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః యువత మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండాలని అలాగే యువత చదువు, ఉద్యోగాలపై దృష్టి సారించాలని హుజూర్‌నరగ్ ఆర్డిఓ ఎన్ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్ర వారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన పోలీసు, రెవిన్యూ, విద్యా, వైద్య, ఎక్సైజ్, ఫారెస్ట్, ఐసిడిసి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజూర్‌నగర్ ఆర్డిఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి కోదాడ డిఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత చెడు మార్గాలలో వెళ్లకుండా ఉండాలని చదువు, ఉద్యోగాలపై దృష్టి పెట్టి జీవితంలో స్థిరపడాలని, ప్రతి స్కూల్లో హెచ్‌ఎం ప్రతి కాలేజీలో ప్రిన్సిపాల్ ఇద్దరు విద్యార్థులతో ఒక కమిటీ ఏర్పాటుచేసి గంజాయి పై దృష్టి సారించాలని, ఎంఈఓలకు సూచించారు. మత్తు పదార్థాలు వినియోగం, అక్రమ రవాణా సంబంధిత నేరాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ సిఐ, కోదాడ రూరల్ సీఐ రామలింగారెడ్డి, రామకృష్ణా రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గౌతమ్, తహశీల్దారు నాగార్జున రెడ్డి, కవిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలలో సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ః రాష్ట్రస్థాయి నిర్వహించిన నెట్ బాల్ పోటీలలో సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ హెచ్ ఎం సిస్టర్ అన్నమ్మ తెలిపారు. ఈ నెల 19, 20, 21 తేదీలలోగురుకుల విద్యాపీట్ ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన నెట్ బాల్ రాష్ట్రస్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ (ఎన్‌జిఎఫ్) లో నల్లగొండ జిల్లా తరుపున ఆడిన సెయింట్ జోసెఫ్ స్కూల విద్యార్థులు బాలికలు రెండవ స్థానం బాలురు మూడవ స్థానం సాధించారు అని ఆమె అన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన నెట్ బాల్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను సెయింట్ జోసెఫ్ స్కూల్ హెచ్ ఎం సిస్టర్ అన్నమ్మ, సుపీరియర్ సిస్టర్ బాల ట్రీజ, సిస్టర్ క్లారా, పాఠశాల పిఈటి కిరణ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం 24కు వాయిదా

### డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్

*నల్లగొండ జిల్లా బ్యూరో*

గాంధీభవన్‌లో ఈనెల 23న జరిగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం 24వ తేదీకి వాయిదా పడినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లాలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులంతా ఈ నెల 24వ తేదీన మధ్యాహ్నం 1గంటకు గాంధీభవన్లో జరిగే సమావేశానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలువుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిలైట్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది.

**పదో తరగతి & ఇంటర్ ఒరిజినల్ మెమోలు పోయినవి**

నేతి శిరీష, తండ్రి కాసం శంకరయ్య అనబడే నేను తేది. 08-012-2023న కోదాడలో మాతానగర్ నుంచి రంగా థియేటర్ వైపు జీరాక్స్ పనుల నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యంలో నా యొక్క పదో తరగతి మెమో & ఇంటర్ ఒరిజినల్ మెమోలు పోయినవి.

ఎవరికైనా దొరికితే సెల్ నెం. 99492 95388 నెంబర్‌కు సంప్రదించగలరు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



నూతనకల్, మేజర్‌న్యూస్ : జాతీయ గణిత దినోత్సవం, శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని నాగార్జున హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల చేత గణిత సంబంధిత ప్రయోగాత్మక పాటవాలను, గణిత సూత్రాలకు సంబంధించిన నిర్మాణ పట్టికలను, ప్రయోగపూర్వకంగా తయారు చేయించి ప్రదర్శింప చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర కోవిదులని,వారి మేధాశక్తిని, అపారమైన ప్రతిభను గురించి విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థుల ప్రతిభ ను వెలికి తీయడానికే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగ పాటవాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యా యులు గుర్రం యాదగిరి గౌడ్,రాజేశ్వరి,బిక్కి రామన్న,రమేష్,యశ్వంత్, వీరన్న, మథిన్,శ్రీలత, మౌనిక, రాజేశ్వరి,నవ్య,శృతి,సునీత, యాసిన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం

***భూదాన్‌పోచంపల్లి :*** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి



టాలెంట్ స్కూల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గణితానికి సంబంధించిన ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వంగూరి పాండు ,ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఇన్చార్జి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు రామానుజం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామానుజం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.గణితానికి సంబంధించిన అంశాలు అర్థమయ్యే విధంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. అదేవిధంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ ఫైనాన్స్ ఇంచార్జ్ రామకృష్ణ సార్ కు మాల్ రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ యజమాన్యం ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ కాజా నవాజ్, ప్రిన్సిపాల్ .వీరేశం, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు..క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విటి నగర్ . జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులు తయారుచేసి విద్యార్థులకు వివరించారు .ఇట్టి ప్రదర్శనను హెడ్మాస్టర్ డాక్టర్. ఆడపాల.వాణి , పిఆర్టియు మండల అధ్యక్షుడు. సుధీర్ సార్, ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




***రామన్నపేట :*** రామన్నపేట పట్టణంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్



నందు మాథెమాటిక్స్ డే, ప్రీప్రైమరీ పిల్లల ఫ్రూట్ కార్నివాల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులచే చేయబడిన మాథెమాటిక్స్ ఎగ్జిబిషన్ వీక్షకులను ఆకర్షించాయి, ప్రీప్రైమరీ పిల్లలు వివిధ రకాలైన పండ్లులతో పిల్లలు వాటిని గురించి వివరిస్తూ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులైన తిరుగుడు మమతా మల్లికార్జున్, గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం మాథెమాటిక్స్, ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. మాట్లాడుతూ పిల్లలకు గణిత శాస్త్రం యొక్క ఆవశ్యకతను పిల్లలకు వివరించారు అలాగే పిల్లలకు చదువుతో పాటు ఇలాంటి కార్యక్రమాలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించడమే మా పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

***ఎన్నారం పాఠశాలలో :*** మండలంలోని ఎన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలు గణిత మేళా నిర్వహించారు, వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు,గణిత క్విజ్ కార్యక్రమం నిర్వహించారు, గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగేష్, అరుణ, విజయ,నర్సిరెడ్డి, శేఖర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

***చండూర్ :*** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్



మీడియం స్కూల్ నందు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు రామానుజన్ ఫోటోకు పూలమాలలు వేసి, ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠిన పేదరికం అనుభవించిన శ్రీనివాస రామానుజన్ ఏనాడు లెక్కల్ని మాత్రం వదల్లేదని, ప్రతిక్షణం వాటిని ఆలోచిస్తూ, వాటిని చేస్తూ.... అదే జీవితంగా మలుచుకున్నారని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు జనని వంటిదని, అందుకే దాన్ని సైన్సలకు మహారాణిగా పిలుస్తారని తెలిపారు. గణితం లేకుండా ఈనాటి ప్రపంచం ఒక్క అడుగైనా ముందుకు వేయలేదని, దైనందిన సమస్యలకు పరిష్కారం కునుక్కొవడానికి శాస్త్ర సాంకేతిక పరిశోధనలు ఉపకరిస్తున్నాయని, ఆ పరిశోధనలకు గణితమే పునాది అని తెలిపారు. తదుపరి విద్యార్థులకు గణిత అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

***మునగాల :*** విద్యార్థులు పరిశోధనా రంగాలను ఎంచుకోవాలని మునగాల మండల



విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లో గణిత శాస్త్ర పితామహుడు రామనుజన్ జయంతి సంధర్భంగా మాంటిసోరి పాఠశాల లో నిర్వహించిన మ్యాథ్స్,సైన్స్ ఫేయిర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థులు సృజనాత్మకత తో పూర్వ కాల పరికరాలు,ఇస్రో మిషన్ పరికారాలు తయారు చేసి ప్రదర్శించారు.ఇటువంటి ప్రదర్శనలతో విద్యార్థులకు చదవు పట్ల ఆసక్తి తో పాటు సృజనాత్మత పెరుగుతుందన్నారు.విద్యార్దులకు బాల్యం నుండే ఉన్నత లక్ష్యాల సాధన కు పునాదులు వేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.పాఠశాల డైరక్టర్ వెంకటేశ్వర్లు,ప్రిన్సిపల్ తేజస్వీ మాట్లాడుతు విద్యార్దులకు గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈకార్యక్ర మం లో ఉపాధ్యాయులు విద్యార్దుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# గాదరి కిశోర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ బేషరతుగా క్షమాపన చెప్పాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ తిరుమలగిరి సభలో మాదిగల పట్ల కోడుకులు అని అవమానకరమైన వాఖ్యలు చేసినందుకు ఈ ఎన్నికల్లో నీకు మాదిగల పాపం తగిలింది అసలు తుంగతుర్తి గడ్డపై తెలంగాణ వాదాన్ని తెచ్చి గ్రామ గ్రామన ఉద్యమాన్ని బలోపేతం చేసింది మందుల సామెల్ అని అన్నారు. తీరా అధికారంలోక వచ్చే ముందు గుంటనక్కలా వ చ్చి ఈ పది సంవత్సరాలు ఫలితాలు పోందింది నీవు కదా అన్నారు. నవంబర్ 30 ఎన్నికల్లో ఓటు రూపంలో మాదిగలు గుద్దిన గూటం దెబ్బలకు పిచ్చి పట్టిన మైకంలో తనలో ఉన్న విషం కక్కుతున్నాడు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామెల్ 51వేల మెజార్టీతో గెలిచినందుకు జీర్ణించుకోలేక మతిస్థిమితం భ్రమించి మందుల సామెల్ పట్ల బెదిరింపు రాజకీయాలు చేస్తే మొన్న జరిగిన ఎన్నికలే కాదు భవిష్యత్తులో ఎక్కడ పోటీ చేసినా ఇలాంటి పరిస్థితే రిపీట్ అవుతుందన్నారు. తుంగతుర్తి నియోజకవ ర్గ ఎమ్మెల్యే మందుల సామెల్‌పై ఈగ వాలినా గాని ఏమి జరిగినా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, అతని అనుచరులదే భాద్యత అన్నారు.

# రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

## డిఎంహెచ్ఓ కోట చలం



మునగాల,మేజర్‌న్యూస్:మండల పరిధి లోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా వైద్య అధికారి డాక్టర్ కోట చలం శుక్రవార ం ఆకస్మికంగా తనిఖీ చేసారు.వైద్యశాల లోని ఓపి, మందుల స్టాక్ రిజిష్టర్, సిబ్బంది హాజరు రిజిష్టర్ లను పరిశీలించారు.వైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.వైద్యులు అన్ని వేళలా అందుబాటులో ఉండాలన్నారు.ఈకార్యక్రమం లో ఆయన వెంట ప్రత్యేక అధికారి వీరయ్య,డాక్టర్ వైష్ణవి,పిహెచ్ఎన్ శారద,సూపర్ వైజర్ శ్రీనివాస్,సునీత వైద్య సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన సౌమ్య

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మండలంలోని పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సిరికొండ సౌమ్య స్కూల్ గేమ్స్-2023 అండర్ -14 విభాగంలో (బాలికల కబడ్డీ) దేవరకొండలో జరగిన జోనల్ మీట్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యింది. జనగామ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొననుంది. రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికైన సిరికొండ సౌమ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్. శ్రీనివాసరావు, పి ఈ టి హుస్సేన్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## గురుస్వామి జగదీశ్వర చారి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని గురుస్వామి మాల్లోజు జగదీశ్వరాచారి అన్నారు. శుక్రవారం శ్రీ శబరికొండ మణికంఠ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వామి మట్ట యాదయ్య గౌడ్, నాగచారి, కోటయ్య, శంకరాచారి, మని దీప్, ఇంద్రకంటి మహేష్, దిలీప్ చారి తదితరులు ఉన్నారు. అదేవిధంగా శ్రీ శబరి కొండ మణికంఠస్వామి దేవాలయంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కనిగిరి గోవర్ధన్ తెలిపారు.

# పల్లివాడ వెస్లీ చర్చిలో విలేజి క్రిస్టమస్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : పల్లివాడలో వెస్లీ చర్చిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గుడ్ షఫర్ట్ అనాధాశ్రమం అబ్దుల్లాపూర్ మేట్ నుండి వచ్చిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఏసు ప్రభును కీర్తిస్తూ పాటలు పాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ గాస్పల్ మినిస్ట్రీస్ పాస్టర్ మీస్సాల్ ఉబేద్ విలేజి క్రిస్టమస్ మాట్లాడారు. లోక రక్షణకోసం యేసు ప్రభువు జన్మించినాడని. పరిశుద్ధ మనసుతో దేవుడిని స్తుతించాలని అన్నారు.ఆశ్రమ నిర్వాహకులు బాజ్జీ క్రిస్టఫర్, సారద్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కళ్ళెం సైదులు సహకారంతో గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి విద్యాసాగర్,దొడ్డి జాకోబ్,బాదె భిక్షం,అప్పం సురేందర్,బందెల శ్రీనివాస్,కళ్ళెం సైదులు సిఎస్ఐ,క్రైస్థవ సోదారులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# తగ్గిన వైరల్ ఫీవర్లు....

## అన్ని పరీక్షల్లో నార్మల్గానే వచ్చాయి...

## కొనసాగుతున్న మెడికల్ క్యాంపు



గరిడేపల్లి, మేజర్ న్యూస్ ః గరిడేపల్లి మండలంలోని కాల్వ పల్లి గ్రామంలో జ్వరాల కారణంగా వైద్య బృందం 19వ తారీఖు నుండి మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ వీధి వీధికి వెళ్లి ధైర్యాన్ని చెప్తూ ప్రతి సంవత్సరం వచ్చే జ్వరాలే ఇవి ప్రతి ఒక్కరూ తప్పకుండా కాచిన నీరు తాగాలని వేడి వేడి ఆహారం తీసుకోవాలని జ్వరాలు తగ్గేవరకు పనులకు వెళ్ళొద్దని, గ్రామ పంచాయితీ వారి సహకారంతో దోమల మందు స్ప్రే చేయిస్తూ తగు జాగ్రత్తలు వైద్య సిబ్బంది తెలిపారు. శుక్రవారం రోజు ఏమి కేసులు రాలేదని డాక్టర్ నరేష్ ఎమ్మెల్ హెచ్పి సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎంలు కవిత అరుణ, ఆశా వర్కర్లు మణమ్మ, రూప, అరుణలు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొని వారికి సహకరించారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి చేయూత



చివ్వెంల, మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామానికి చెందిన మేడబోయిన లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 100 కేజీల బియ్యాన్ని విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడబోయిన నాగరాజు, 3వ వార్డు మెంబర్ గుడిసె రామకృష్ణ, యలగబోయిన మధు, చింతల జానయ్య, బొంబాయి వెంకన్న పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ ఇలాకాలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకారి సంఘం చైర్మన్ యరగాని శ్రీనివాస్, హుజూర్‌నగర్ మున్సిపాలిటి 27 వార్డు కౌన్సిలర్ యరగాని గురవయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు ఎరగాని సత్యనారాయణ శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ నివాసంలో వారికి సాదరంగా కాంగ్రెస్ పార్టీ కుండువా కప్పి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి– పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన హుజూర్‌నగర్ పిఎసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ యరగాని గురవయ్య మాట్లాడుతూ అభివృద్ధికి ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని, మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం హుజూర్‌నగర్ ప్రాథమిక సహకార సంఘ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ తన వంతు సహకరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్. హుజూర్‌నగర్ మున్సిపాలిటి 1 వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అభివృద్ధికి ఆకర్షితులై శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఒకటో వార్డు కౌన్సిలర్ కొమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే మంత్రి ఉత్తమ్ వల్లనే సాధ్యపడుతుందని, తాను తన మిత్ర బృందం నిర్ణయించుకొని మంత్రి ఉత్తమ్ సూచన మేరకు చేరామని, కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 3వార్డు కౌన్సిలర్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వేముల వరలక్ష్మి నాగరాజు, కస్తాల శ్రావణ్ కుమార్, వెలిదండ సరతతా వీరారెడ్డి, తేజావత్ రాజానాయక్, వీర్లపాటి గాయాత్రి భాస్కర్ పాల్గొన్నారు.

# తలసేమియా సికిల్ సెల్ వ్యాధిపీడితులను ప్రభుత్వం ఆదుకోవాలి

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : తలసేమియా సికిల్ సెల్ వ్యాధిపీడితులను ప్రభుత్వం ఆదుకోవాలని కూచిపూడితండకు చెందిన బి రఘురాం విజ్ఞప్తి చేశారు. 2016లో తలసేమియా సికిల్ సెల్ వ్యాధిపీడితులను దివ్యాంగులుగా గుర్తిస్తూ ప్రభుత్వం జీవో జారీచేసిందన్నారు. తలసేమియా సికిల్ సెల్ వ్యాధిపీడితులకు సదరం సర్టిఫికెట్లు, పింఛన్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత



నకిరేకల్, మేజర్‌న్యూస్ ః క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని మిని స్టేడియంలో ఎన్ఎస్‌యూఐ ఆద్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడడం మానసిక ప్రశాంతత లభిస్తుందని, స్నేహభావం పెంపోందుతుందన్ని, చక్కని ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. పోటీలలో పాల్గొనేవారు అందరు సోదరభావంతో ఆడుతు భవిష్యత్తులో ఉన్నత స్ధానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కిశోర్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగినటువంటి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాపార్టీ నాయకుడు మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిషోర్ మాట్లాడిన మాటలను వక్రికరించారని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల పమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలలాను ఎంతో అభివృద్ది చేశార న్నారు. తొమ్మిది సంవత్సరాలలో పార్టీలకతీతంగా జండాలకు అతీతంగా కిషోర్ కుమార్ పనిచేయడం జరిగిందన్నారు. 6నెలల్లో ప్రభుత్వం పడిపోయి అవసరమైతే ఉప ఎన్నికలు వస్తే మీరంతా సిద్దంగా ఉండే విధంగా ఉండాలన్నారు. కానీ మీరు ఆ మాటలను ఏదో వ్యతిరేకించే ఇక్కడున్న ఎమ్మెలకు ఏదో అయితది అని మీ అంతట మీరే ఊహించుకోని మా నాయకుడు గాదరి కిశోర్‌ను ఇబ్బంది పెట్టె విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కొంత మంది నాయకులు కబర్ధార్ కిషోర్ అంటున్నారు 9 సంవత్సరాలలో మేము ఎవ్వరిని కబర్ధార్ అనలేదన్నారు. అమలుకుసాధ్యం కాని హామీలు ఇవ్వడంతో ప్రజలలో వ్యతిరేకత మొదలైంది కాబ్బట్టె ప్రజలను తప్పుదోవ పట్టించుకోండానికే మా నాయకుడిని బదనాం చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోతే రానున్న రోజుల్లో తుంగతుర్తి ప్రజలు నియోజకవర్గం నుండి తరిమికోట్టే రోజులు ముందున్నాయన్నారు. నిజంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నవాళ్ళు అయితే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరుపున కోట్లాడడానికి మేము ఎప్పుడూ సిద్దంగా ఉన్నామన్నారు. గాదరి కిశోర్ పైన అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ రాములు, గుండ శ్రీనివాస్, మామిడి సర్వయ్య, శేఖర్ బాబు తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఇంచార్జి డిఇఓ

మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మండల వనరుల కేంద్రం(ఎంఆర్‌సి), సిడబ్ల్యూఎస్ఎన్ భవిత కేంద్రంతోపాటు స్ధానిక ప్రాథమిక పాఠశాలలనుజిల్లా ఇంచార్జ్ విద్యాశాఖాదికారి ఎన్.ప్రశాంత్ రెడ్డి శుక్రవారం సంర్శించారు. విద్యార్థులకు పాఠశాలలో అమలు జరుగుతున్న ఎఫ్ఎల్ ఎన్ (తొలిమెట్టు) వివరాలను తెలుసుకొని విద్యార్థుల వర్క్‌బుక్స్, టీచర్ డైరీ పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి, ప్రశ్నలడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలి సంతృప్తిని వ్యక్త పరిచారు. మధ్యాహ్న భోజన వివరాలను ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డిని అడిడగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. ఐఇఆర్‌సి భవిత కేంద్రంలో విద్యార్థులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో స్ధానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అరుణాదేవి, లలిత, జ్యోతి, లక్ష్మ పాల్గొన్నారు.



సూర్య



# కేంద్ర ప్రభుత్వ పాసిస్టు విధానాలను ఎండగట్టాలి

## - వామపక్ష పార్టీల నేతలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, లోక్‌సభ, రాజ్యసభలో పార్లమెంటు సభ్యులను 146 మందిని సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్ లు మాట్లాడుతూ బిజెపి ఎంపీల పాసులతో పార్లమెంటులోకి జొరబడి పొగ బాబు లేసి నిరసన తెలుపడం జరిగిందని, అదేవిధంగా పార్లమెంటు బయట కూడా నిరసన తెలుపడం, దీనిపైన సమగ్ర విచారణ జరపాలని పార్లమెంటు భవనానికి భద్రత లేదని, ఈ భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభలో, లోక్ సభలల నుండి 146 మంది ప్రతిపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్టుగా స్పీకర్ ప్రకటించడం అన్యాయమని చెప్పారు. ఎవరైతే పార్లమెంటులోకి పోవడానికి అనుమతి ఇచ్చి పాసులు ఇచ్చి పంపించారో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. బిజెపి ఎంపీల పాసులు వారికి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఆ పార్లమెంటు సభ్యుడిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ ఈ పార్లమెంటు భద్రతకు ముప్పు వాటిలో చేసిన వ్యక్తిని వదిలిపెట్టి ప్రశ్నించిన వాళ్లను 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడానికి వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. భద్రత గురించి రాజ్యం గురించి గొప్ప గొప్ప దేశభక్తి గురించి గొప్ప గొప్ప మాటలు మాట్లాడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాని, హోం మినిస్టర్ అమిత్ షా గాని కనీసం భద్రతపై నోరుమేదుప లేదని అన్నారు. అంటే బిజెపి ఎంపీలు చేస్తేనేమో తప్పు కాదు వారు చేసిన తప్పును తప్పని అన్నందుకు సస్పెండ్ చేస్తారా ? ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం? అని విమర్శించారు. ఇది నియంతృత్వం కాబట్టి దీనిని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వామ పక్ష పార్టీల నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సీ హెచ్. లక్ష్మి నారాయణ, ఎండి.సలీమ్, లోడంగి శ్రవణ్ కుమార్, పి.నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మహేష్, విశ్వనాదుల లెనిన్, శంకర్, నల్పరాజు సైదులు, కొండ ఎంకన్న, బొల్లు రవీంద్ర కుమార్, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ మధుసూదన్ రెడ్డి, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదివిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం


విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ వార్షిక రిపోర్టును లాంఛనంగా ఆవిష్కరించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని తెలగాణ స్టేట్ పోలీస్ ఇన్‌టెగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ బిల్డింగ్‌లోని ఆడిటోరియం హాల్‌లో 2023 సంవత్సరంలో హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో చోటుచేసుకున్న నేరాలు,ఘోరాలు,శాంతిభద్రతల పరిరక్షణలో నగర పోలీసులు పోషించిన పాత్ర ఇతరరత్రా విషయాలపై ప్రత్యేకంగా రూపొందించిన "హైదరాబాద్ సిటీ పోలీస్ యాన్నివల్ రౌండ్‌అప్-2023కు సంబంధించిన సావనీర్‌ను నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి లాంఛనంగా విడుదల చేశారు. ఈ సావనీర్‌లో నగర పోలీసులు పోషించిన పాత్రకు సంబంధించిన అన్ని విషయాలను ఇందులో పొందుపర్చారు. ప్రధానంగా నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంతో పోలీసులు పోషించిన పాత్రలు,ఏంతమేరకు చోరీ సొత్తును నిందితులనుంచి రికవరి చేసినారో,నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకుని జైలుకు పంపించారో,షీ టీమ్ సిబ్బంది ఏంతమంది పోకిరీలను పట్టుకుని జైలుకు పంపించారో, హత్యలకు పాల్పడిన నిందితులను పట్టుకుని,జైలుకు పంపారో, హత్యయత్నంకు పాల్పడిన నిందితులను పట్టుకున్నారో,మొబైల్,చోరి సొత్తు రికవరి తదితర అంశాలకు సంబంధించిన నేరాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసులు పోషించిన కీలక పాత్రను ఈ సావనీర్‌లో రూపొందించారు. ప్రధానంగా రిపబ్లిక్ దినోత్సవ సంబరాలు, మహాశివరాత్రి,హోళి,షబ్బే ఈ బరాత్,శ్రీరామ నవమి ఊరేగింపు,శ్రీహనుమాన్ జయంతి వేడుకలు,షబ్బె ఈ ఖాదర్,రంజాన్,తెలంగాణ రాష్ట్ర అవతరణ,బోనాల పండుగతోపాటు నవంబర్-డిసెంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల బందోబస్తులు,ఎన్నికల ఫలితాల సందర్భంగా శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండ తీసుకున్న చర్యలకు సంబంధించిన వాటిలో పోలీసులు చేపట్టిన విధులకు సంబంధించిన విషయాలను సావర్‌నీర్‌లో పొందుపరిచారు. ఈ సావనీర్ ఆవిష్కరణలో నగర పోలీసు ఉన్నతాధికారులు,అధికారులు తదితర వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్లకు మధ్యవర్తిత్వ నైపుణ్యాలను నేర్పిస్తాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సమస్యలను సామరస్యంగా పరిష్కరించడంలో మరియు కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంలో మధ్యవర్తిత్వం యొక్క ప్రాముఖ్యత చాలా విలువైనదని లండన్ కు చెందిన రాడంక్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులు డాక్టర్ రేణు రాజ్, ఆసరా వ్యవస్థాపకులు హబీబ్ సుల్తాన్ అలీ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగులోని ప్రెస్ క్లబ్లో ఇరువురు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ వేదికగా ఏర్పాటైన ఆసరా మధ్యవర్తిత్వ కేంద్రానికి యు కే లోని రాడాంక్స్ లిమిటెడ్ మధ్యవర్తిత్వ కేంద్రంనకు ఈ సందర్భంగా ఎంవోయూ కుదుర్చుకున్నారు. మధ్యవర్తిత్వంలో ఏండ్లుగా అనేక కేసులను ప్రపంచవ్యాప్తంగా పరిష్కరిస్తున్న రాడాన్క్స లిమిటెడ్ ఆశ్రాకు అండగా నిలుస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా 18 19 తేదీల్లో లండన్ లోనే హౌస్ ఆఫ్ లార్డ్స లో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.తాము ఐదు రోజులపాటు ఔత్సాహికులకు 40 గంటల శిక్షణను అందించనున్నామని చెప్పారు. భవిష్యత్తు మధ్యవర్తిత్వ నైవుణ్యం కలిగిన ఉద్యోగులదేనని ఈ సందర్భంగా ఇరువురు ప్రకటించారు. కావున హైదరాబాద్ వేదికగా ఏర్పాటు అవుతున్న అశ్రా మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఉపయోగించుకోగలరని ఇరువురు వెల్లడించారు. ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు జి హరికుమార్, తెలంగాణ రాష్ట్ర లీగల్ కోఆర్డినేటర్లు (ఆశ్రా), తెలంగాణ అధ్యక్షులు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ట్రాన్స్‌జెండర్లకు ఆర్థిక పునరావాస పథకం కింద ఆర్థిక సహాయాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తన కార్యాలయంలో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లకు ఆర్థిక పునరావాస పథకంకింద ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆర్థిక చెక్కులను అందుకున్న వారిలో ట్రాన్స్ జెండర్లు కాంటే ప్రేమ,చిట్టి మహతి,వాద్యత్ అఖిలేష్ రాజ్‌పుత్‌లు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయంద్వారా ట్రాన్స్‌జెండర్లు తమ జీవనోపాధికోసం ఉపయోగించుకుని తమ కాళ్ళమీద నిలబడి సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేందర్‌కూడ పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ శ్రీనగర్ కాలనీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ నుండి ఇరుము డులతో శబరిమలై కి బయలుదేరుతున్న ఇయ్యప్ప స్వాములతో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ సెక్రటరీ డాక్టర్ పి.వి .రవి శేఖర్ రెడ్డి. పాల్గొన్నవారు. కార్యక్రమం లో చంటిగురుస్వామి ,శ్రీనివాసగౌడ్ గురుస్వా మి ,సంతోష్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

## పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపిల సస్పెండ్‌కు నిరసనగా ధర్నా చౌక్ వద్ద నిరసనను వ్యక్తంచేసిన కార్వాన్ కాంగ్రెస్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ సమావే శాల్లో బి.జె.పి. ప్రభుత్వం 141 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏం.పి.లను సస్పెండ్ చేసినందుకు నిరసననగా శుక్రవారం ఇందిరా పార్కులోని ధర్నా చౌక్‌వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో కార్వాన్ ఏ బ్లాకు అధ్యక్షులు కురకుల కృష్ణ, బి బ్లాకు అధ్యక్షులు చంటీ బాబు,నగర కాం॥గ్రెస్ ప్రధాన కార్యదర్శి ముంగి రఘుపాల్‌రెడ్డి, ఆకుల చంద్రశేఖర్,కార్యదర్శి అబ్దుల్ హమీద్,గిరి,వినోద్‌సింగ్, కార్వాన్ డివిజ్ తరపున రాంకుమార్,జి.కిషన్,దుర్గాప్రసాద్,గోవర్ధన్‌రెడ్డి,ఫయాజ్,శ్రీనివాస్,బాషా,భాస్కర్‌లు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



శుభోదయ నగర్ లో మంచి నీటి పైప్ లైన్ లో వాటర్ ప్రెజర్ తక్కువ వస్తుందని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం వాటర్ వర్క్స ఏ ఈ రోహిత్ తో కలిసి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ వెళ్లి సమస్యను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జియాగూడలోని శ్రీరంగనాథ దేవాలయంలో జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొనాలంటూ ఆహ్వానం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథస్వామి దేవాయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి పండుగ వేడుకల్లో తగిన భాగస్వామ్యం కావాలంటూ టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేష్‌గౌడ్‌ను ప్రత్యేకంగా డి.సి.సి. అధ్యక్షులు సి.రోహిన్‌రెడ్డి,కార్వాన్ నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు కురకుల కృష్ణ,చంటీ బాబు,గిరి,రాంకుమార్,గజ్రే కిషన్,గోవర్ధన్‌రెడ్డిలుకల్సి ఆయనకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రాన్ని అందజేసి,వైకుంఠ ఏకాదశి పండుగ వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేయాలని వారు విన్నవించారు. అందుకు వారు ప్రత్యేకంగా టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేష్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఆలయంలో స్వామి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నేడు వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయములో వేంచేసి యున్న ★శ్రీ కోదండ రామాలయములో ఉ.3.30 ని.లకు ప్రత్యేక అభిషేకము,★ అనంతరము ఉ.5.30 ని.ల నుండి స్వామివారి ఉత్తర ద్వార (వైకుంట) దర్శన భాగ్యం కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాస శర్మ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి లు తెలిపారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘంలో ఎలాంటి గందరగోళం లేదు-కేంద్ర కమిటీ ఖండన

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కొన్ని పత్రికల్లో,సామాజీక మాధ్యమాల్లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘంపై,వ్యవస్థాపక అధ్యక్షులు వి. శ్రీనివాస్‌గౌడ్‌పై వస్తున్న ఊహాజనిత నిరాధార అతస్య ప్రచారాన్ని టి.జి.ఓ. కేంద్ర కమిటీ ఏకగ్రవంగా ఖండిస్తున్నది,కొన్ని వార్త పత్రికల్లో వచ్చిన కథనాలను పూర్తిగా అసత్యమని తెలియజేస్తున్నట్లు కేంద్ర కమిటీ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం టి.జి.ఓ.రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సామల సహదేవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ,కోశాధికారి పి. రవీందర్‌కుమార్,ఉపాధ్యక్షులు వి. సుజాత,కార్యదర్శి బి. వెంకటయ్య,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణా యాదవ్,వరంగల్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ ఏ.జగన్‌మోహన్‌రావులు ఖండనకు సంబంధించిన పత్రిక ప్రకటనను జారీచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్బంధాల అణిచివేతల మధ్య స్వరాష్ట్ర ఆకాంక్షకోసం జరిగిన తెలంగాణ మలిదశ పోరాటంలో అధికారులంతా ఏకమై వి.శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులంతా భాగస్వాములం అయ్యి,రాష్ట్ర సాధనలో కీలక భూమికను పోషించడం జరిగిందన్నారు. అధికారులుగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వంలో సకల జనుల సమ్మెలాంటి అనేక ఉద్యమాల్లో పాల్గొని వారి నాయకత్వంలో నిర్బంధాలను ఏదుర్కొని నిలబడడం జరిగిందన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘాన్ని స్థాపించడమే కాకుండా సంఘ ఉన్నతికి ఎంతో పాటుపడిన వ్యవస్థాపక అధ్యక్షులు వి. శ్రీనివాస్‌గౌడ్,సంఘానికి ఏల్లవేళలా అండగా నిలిచారని,వారు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘానికి జీవిత కాలం వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉంటున్నారని వారు చెప్పారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘంలో ఉద్యమకాలంనుంచి కూడ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న సంఘం కార్యవర్గంలోని అధ్యక్షులపై అసత్య ప్రచారాలు చేయడాన్నికూడ కేంద్ర కమిటీ ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 28 తేదిన ఉదయం 10.30 గంటలకు నాంపల్లి గృహకల్పలోని టి.జి.ఓ. కేంద్ర సంఘం కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంను ఏర్పాటు చేసుకుని,విషయాలన్నింటిని పూర్తిగా చర్చించుకుని తదుపరి కార్యచరణను ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు.

సూర్య



# పార్లమెంట్‌లో ఎంపీల గొంతు నొక్కుతున్న మోడీ ప్రభుత్వం

## డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడనీయకుండా మోడీ ప్రభుత్వం ఎంపీల గొంతు నొక్కుతుందని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఇండియా కూటమికి చెందిన ఎంపీలను మోదీ ప్రభుత్వం పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం నల్గొండలో సేవ్ డెమోక్రసీ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ఎంపీలను అడిగే హక్కు లేకుండా సస్పెండ్ చేసిందని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం మతం,కులం పేరుతో బడుగు, బలహీన వర్గాలను అ అణగా తొక్కుతుందని ఆరోపించారు. ప్రభుత్వ సెక్టార్లను ప్రైవేటు పరం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో నియంత పాలన సాగించిన కెసిఆర్ ను ఇంటికి సాగనంపిన విధంగానే రాబోయే లోక్ సభ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను మాట్లాడనీయకుండా గొంతు నొక్కారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీలో అందరూ స్వేచ్ఛగా మాట్లాడుతున్నారని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు సీట్లతో పాటు అన్ని స్థానాలను గెలుచుకుంటుందని అన్నారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య లు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఎంపీలను అనైతికంగా సస్పెండ్ చేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందని విమర్శించారు. గతంలో నిరంకుశంగా వ్యవహరించిన కేసీఆర్ ను సాగనంపడం జరిగిందన్నారు. అదేవిధంగా రాహుల్ గాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో త్వరలో మోదిని సాగనంపడానికి ఉద్యమించాలన్నారు. 10 ఏళ్ల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి, సయ్యద్ సమద్, బాబా, గడిగ శ్రీనివాస్, బుర్రి రజిత యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, బీరం కరుణాకర్ రెడ్డి, గురిజ వెంకన్న, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, రుద్రాక్ష వెంకన్న, కిన్నెర అంజి, ఇటికాల శ్రీనివాస్, జానీ యాదవ్, బాబా, చింత యాదగిరి, సహదేవ్, ఏడుదొడ్ల వెంకట్ రామ్ రెడ్డి ,వడ్డేపల్లి కాశీరాం, ఎం.ఏ ఖయ్యూం బాబా, బాబురావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలి

## యూత్ కాంగ్రెస్ నాయకులు తౌర్పునూరి రవి గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : 1956 - 57 రెవిన్యూ రికార్డుల ప్రకారం చౌటుప్పల్ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 113,114లో ప్రభుత్వ భూమి ఉన్నదని, అట్టి భూమిని అధికారులు కాపాడాలని చౌటుప్పల్ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు తౌర్పునూరి రవి గౌడ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ పరిధిలోని 113, 114 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమికి సంబంధించి అధికారులు హద్దు రాళ్లు నిర్మించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు తౌర్పునూరి రవి గౌడ్, చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ పరిధిలో ఉన్న 113, 114 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అట్టి ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలని ప్రభుత్వ కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించారు.

# అవిశ్వాస తీర్మానం పై తేదీని వెంటనే ప్రకటించాలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై సొంత పార్టీ కౌన్సిలర్లే అసమ్మతిగా ఉన్నారని భువనగిరి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశానికి సొంత పార్టీ కౌన్సిలర్లు గైర్హాజరు కావడమే దీనికి నిదర్శనమన్నారు. విశ్వాసం కోల్పోయిన మున్సిపల్ చైర్మన్ పై వైస్ చైర్మన్ పై మున్సిపల్ అవిశ్వాస తీర్మానానికి తేదీని వెంటనే ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్లు హాంకారపూరితంగా సొంత పార్టీ కౌన్సిలర్లను ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లను అవమాన పరుస్తూ అగరవపరుస్తూ కార్మికులను అధికారులను సైతం వారి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన తీరును ఈరోజు జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి సొంత పార్టీ కౌన్సిలర్లు గైర్హాజర్ కావడం వెంటనే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ రాజీనామా చేయాలని రాయగిరికు రెండు జోడు పదవులను దక్కించుకొని వాళ్లకే ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి వైఖరి పట్ల పట్టణ ప్రజలంతా ఆత్మగౌరవ పోరాటంలో భాగమే సపక్ష పార్టీ కౌన్సిలర్లు గైర్హాజర్ కావడం ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టడం భువనగిరి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ అర్హత కోల్పోయారు కావున వెంటనే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాయకుండా అవిశ్వాస సమావేశ తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పచ్చల హేమలత జగన్మోహన్, వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, కైరం కొండ వెంకటేష్,ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్ నజీమా సలావుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జహంగీర్ కూర వెంకటేష్ ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధర్యంలో

# మహిళలకు చీరల పంపిణీ

## సిరిప్రగడ శ్రీనివాస శర్మ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో పానగల్లు పచ్చల సోమేశ్వరాలయంలో మహా పడిపూజ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సిరిప్రగడ శ్రీనివాస శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్లు పచ్చల సోమేశ్వరాలయంలో మహాపడిపూజ ఘనంగా జరిగిందని, పెద్దల స్వాములు, భక్తులు, మహిళల తరలివచ్చారని తెలిపారు. వారి సేవా సంస్థ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముందు ముందు ఇంకా మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిరిప్రగడ శ్రీనివాసశర్మ, ముఖ్య సలహాదారులు రుద్రాక్ష నరసింహ్మ, కోశాధికారి సరిప్రగడ వసంత, కమిటీ సభ్యులు పులిజాల వెంకటేశ్వరరావు, శ్రీ పచ్చల సోమేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ చాపల యాదయ్య, నవీన్ శర్మ, రామగిరి సాయి, గోపిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆండాలమ్మ ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 19,74,405.

# జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి చేయూత




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వై.అక్షిత జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికై బీహార్ లోని పాట్నాకు వెళ్తున్న సందర్భంగా విద్యార్థినికి శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భారత లవ కుమార్ సహకారంతో రూ .10 వేలు, నేతాజీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు మక్తాల వెంకటేష్ ,తడక గౌరీ శంకర్ కార్యవర్గ సభ్యులు గునిగంటి వెంకటేష్ ,ముప్పిడి శ్రీనివాస్ ,సహకారంతో రూ .10 వేల లను ఆర్థిక సహాయాన్ని అందించి విద్యార్థినికి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినికి వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి , పిఈటి భావన , వెంకటరమణ మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# క్రైస్తవుల దుస్తువుల పంపిణీ, ఫీస్టు కార్యక్రమం విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : క్రీస్తునందు ప్రియమైన భువనగిరి పట్టణ మరియు మండల దైవ సేవకులకు వందనములు తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం భువనగిరిలో గల ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో శనివారం ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు క్రిస్మస్ సంబరాలు -2023 క్రైస్తవులకు దుస్తువుల పంపిణి, ఫీస్ట్ కార్యక్రమం ఉంటుంది. కావున దయచేసి భువనగిరి పట్టణ మరియు భువనగిరి మండల క్రైస్తవులందరు పాల్గొని పూర్తి మహిమ దేవునికి కలిగే విదంగా మనందరికీ ఆశీర్వాదకరంగా ఉండునట్లు ఈ కార్యక్రమం విజయవంతం చేయగలరని మనవి.